చెరువుల మరమ్మతుతో భవిష్యత్ తరాలకు మేలు

- శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి

చెరువు మరమ్మతు పనులు ప్రారంభిస్తున్న మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి

చిట్యాల, ఏప్రిల్ 9 : చెరువుల మరమ్మతుతో భవిష్యత్ తరాలకు మేలు కలుగుతుందని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఉరుమడ్ల గ్రామంలో రూ.1.18కోట్లతో చేపట్టిన ఊర చెరువు మరమ్మతు పనులను బుధవారం ప్రారంభించి మాట్లాడారు. చెరువుల మరమ్మతుల వల్ల భూగర్భ జలాలు పెరిగి పంట పొలాలకు మేలు చేకూరుతుందన్నారు. చెరువుల్లో నీరు చేరితే పంటలు సమృద్ధిగా పండుతాయన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనర్సింహ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోనేటి యాదగిరి, ఆర్య వైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు, నాయకులు చెరుకు సైదులు, పొలగోని స్వామి, నాయకులు పల్లపు బుద్ధుడు, జనార్దన్, జనపాల శ్రీను, యాదవ సంఘం అధ్యక్షుడు బొడ్డు శ్రీను, ఉయ్యాల నరేశ్, మర్రి రమేశ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

- ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి

కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి

గుర్రంపోడు, ఏప్రిల్ 9: ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకొని మద్దతు ధర పొందాలని సాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని కొప్పోలు గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం జూనూతుల గ్రామం లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో జడ్పీ మాజీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, మాజీ జడ్పీటీసీ గాలి రవికుమార్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ చనమల్ల యాదవరెడ్డి, ఎంపీడీఓ మంజుల, ఏఓ కంచర్ల మాధవరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

నిడమనూరు : మండలంలోని తుమ్మడం గ్రామంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో హౌసింగ్ పీడీ రాజ్‌కుమార్, జడ్పీ మాజీ వైస్‌చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, నిడమనూరు, హాలియా మార్కెట్ చైర్మన్లు అంకతి సత్యం, తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, నాయకులు ముంగి శివమారయ్య, నూకల వెంకట్‌రెడ్డి, మర్ల చంద్రారెడ్డి, కొండా శ్రీనివాస్‌రెడ్డి, నర్సింగ్ విజయ్ పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే బాలూనాయక్

సీఎం సహాయనిధి చెక్కు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

చందంపేట(దేవరకొండ), ఏప్రిల్ 9 : అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తామని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్ అన్నారు. నియోజకవర్గంలోని 200 మంది లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన రూ.80లక్షల విలువైన చెక్కుల బుధవారం దేవరకొండ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ఎమ్మెల్సీ శంకర్‌నాయక్‌తో కలిసి ఆయన అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికి సీఎం సహాయనిధి వరమన్నారు. అనంతరం దేవరకొండ, డిండి, చందంపేట మండలాలకు చెందిన లబ్ధిదారులకు మంజూరైన షాదీ ముబారక్, కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమునా మాధవరెడ్డి, సిరాజ్ ఖాన్, మున్సిపల్ మాజీ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, వడ్త్య దేవేందర్‌నాయక్, ముక్కమల వెంకటయ్యగౌడ్, పీఏసీఎస్ చైర్మన్ వేణూధర్‌రెడ్డి, మాజీ ఎంపీపీలు జానియా దవ్, మేకల శ్రీనివాస్‌యాదవ్, మాజీ జడ్పీటీసీలు సురేశ్‌గౌడ్, లచ్చిరాంనాయక్, హరి నాయక్, పున్న వెంకటేశ్వర్లు, హనుమంతు వెంకటేశ్‌గౌడ్, తాసీల్దార్ సంతోశ్‌కిరణ్ పాల్గొన్నారు. అనంతరం పట్టణంలో నిర్వహించిన రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీలో పాల్గొన్నారు.

కాంటా వేసిన 24 గంటల్లోగా మిల్లులకు ధాన్యం

- అదనపు కలెక్టర్ శ్రీనివాస్

కనగల్ ఐకేపీ సెంటర్‌లో ధాన్యాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ శ్రీనివాస్

నల్లగొండ సిటీ, ఏప్రిల్ 9 : ఐకేపీ కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోగా రైస్ మిల్లులకు తరలించాలని అదనపు కలెక్టర్ శ్రీనివాస్ ఆదేశించారు. బుధవారం కనగల్‌లో ఐకేపీ కేం ద్రం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ను సందర్శించారు. ధాన్యం కొనుగోళ్లపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐకేపీ కేంద్రాల్లో రైతులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని, గన్నీ బ్యాగులు, టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఆయన వెంట డీఎం హరీశ్, ఏఓ అమరేందర్‌గౌడ్, ఏపీఎం సంకుహరి, సీసీలు ఉన్నారు.

మత్తు పదార్థాల వల్ల కలిగే నష్టాలపై అవగాహన

పోటీల్లో విజేతలను అభినందిస్తున్న అధ్యాపకులు

రామగిరి,ఏప్రిల్ 9 : తెలంగాణ ఆంటీ నార్కొటిక్ బ్యూరో ఆదేశాల మేరకు నల్లగొండలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఈ నెల 7వ తేదీ నుంచి 9 వరకు ప్రభుత్వ డిగ్రీ మహిళా కళాశాల, నల్లగొండలోని ప్రతిబంధక డ్రగ్స్ కమిటీ ఆధ్వర్యంలో మత్తు పదార్థాల వల్ల కలిగే నష్టాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వీధి నాటకం, పోస్టర్, నినాద రచన, షార్ట్ ఫిల్మ్, డిబెట్, క్విజ్, సోషల్ మీడియా చాలెంజ్, రాప్, కవితల పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బుధవారం కళాశాల ప్రిన్సిపాల్ కె.శ్రీనివాసరాజు, డాక్టర్ కె. శ్రీనివాస్, కె.మంజుల, యాంటీ డ్రగ్ కమిటీ కోఆర్డినేటర్ ఏ.వసంత బహుమతులు అందించారు. కార్యక్రమంలో కన్వీనర్లు ఎస్.రాజారాం, మల్లికార్జున్, పి.పుష్పలత, ఎస్.ఉప్పలయ్య, డా.మల్లేశ్వరి, వై.సునీత, ఈ.రామిరెడ్డి, వైవీ. రామారావు, న్యాయనిర్ణేతలు డాక్టర్ సలయ్య, చైతన్య సుధ, కమిటీ సభ్యులు ఎ.దయానంద్, ఉరూజ్ అఫ్షాన్ జబీన్, చైతన్య సుధ పాల్గొన్నారు.

పాఠశాలల అభివృద్ధికి ఉపాధ్యాయులు కృషి చేయాలి

- ఎంపీడీఓ విజయకుమారి

మాట్లాడుతున్న ఎంపీడీఓ విజయకుమారి

త్రిపురారం, ఏప్రిల్ 9: ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కృషి చేయాలని ఎంపీడీఓ కునిరెడ్డి విజయకుమారి అన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంఈఓ రవినాయక్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ప్రతి గ్రామంలో 5 నుంచి 14 సంవత్సరాల మధ్య వయస్సున్న పిల్లలు ప్రభుత్వ పాఠశాలలో చదివేలా చూడాలన్నారు. కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు వి.సైదిరెడ్డి, గంగాధర్‌రావు, వెంకట్, ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, ఎస్ఓ విజయలక్ష్మి, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రోడ్డుపై నిలిపిన ట్రాక్టర్‌ను బైక్ ఢీకొని వ్యక్తి మృతి

శాలిగౌరారం, ఏప్రిల్ 9 : ట్రాక్టర్‌ను వెనుక నుంచి బైక్ ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని ఎన్జీకొత్తపెల్లి గ్రామంలో మంగళవారం రాత్రి చోటు చేసుకుంది. శాలిగౌరారం ఎస్ఐ సైదులు తెలిపిన వివరాల ప్రకారం.. యాదాద్రి, భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండలం లక్ష్మీదేవికాల్వ గ్రామానికి చెందిన బండి యాదగిరి(55) కట్టంగూర్ మండలం నారగూడెం గ్రామంలోని తన బంధువుల ఇంట్లో జరిగిన శుభ కార్యానికి బైక్‌పై హాజరై రాత్రి తిరుగు ప్రయాణమయ్యాడు. మండలంలోని ఎన్జీకొత్తపెల్లి గ్రామ శివారులో రోడ్డు పక్కన ఆపి ఉన్న ట్రాక్టర్‌ను ఢీకొట్టాడు. దాంతో తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడుర. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

ఎండుతున్న హరితహారం మొక్కలు

- ఎండలు మండుతున్నా.. నీళ్లు పోసేవారు కరువు

కొండమల్లేపల్లిలో జాతీయ రహదారి డివైడర్ మధ్యలో ఎండుతున్న హరితహారం మొక్కలు

కొండమల్లేపల్లి, ఏప్రిల్ 9 : కొండమల్లేపల్లి పట్టణంలో రోడ్డు వెంట, డివైడర్ల మధ్య నాటిన హరితహారం మొక్కలు ఎండిపోతున్నాయి. ఎండలు మండుతున్నా వాటికి కనీసం నీరు పోసేవారు కరువవడంతో మొక్కలు ఎండిపోతున్నాయి. గత బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో హరితహారం కార్యక్రమంలో భాగంగా రహదారులకు ఇరువైపులా.. రోడ్డు మధ్యలో మొక్కలు నాటారు. గత ప్రభుత్వం వాటిని సంరక్షించేందుకు చర్యలు తీసుకోవడంతో అవి ప్రస్తుతం పెరిగి పెద్దగయ్యాయి. కానీ సంవత్సర కాలంగా వాటిని పట్టించుకునే వారు లేక పోవడంతో ఎండిపోతున్నాయి. కొండమల్లేపల్లి పట్టణంలోని 167 జాతీయ రహదారిపై దేవరకొండ రోడ్డులో గల డివైడర్ మధ్యలో గత ప్రభుత్వం హరితహారం ద్వారా మొక్కలు నాటి వాటి సంరక్షణను గ్రామపంచాయతీకి అప్పగించింది. మొక్కలకు నీరు పెట్టేందుకు ట్రాక్టర్, వాటర్ ట్యాంకర్‌ను సైతం కొనుగోలు చేసి ఇచ్చింది. గతంలో మొక్కలకు ప్రతిరోజూ నీరు పోసి సంరక్షించేవారు. ప్రస్తుతం వాటికి నీరు పోసే వారు కరువవడంతో మొక్కలన్నీ ఎండిపోతున్నాయి. మొక్కలకు రక్షణ ఏర్పాటు చేయక పోవడంతో పశువులకు ఆహారంగా మారుతున్నాయి. దాంతో గతంలో పచ్చగా దర్శనమిచ్చిన రహదారి నేడు కళావిహీనంగా మారింది. ఈ రోడ్డు గుండా నిత్యం ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు దేవరకొండకు వచ్చి వెళ్తున్నా.. ఎండుతున్న మొక్కల గురించి పట్టించుకోక పోవడంపై స్థానికుల నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

నేడు బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం

మర్రిగూడ, ఏప్రిల్ 9 : మండల కేంద్రంలోని విజయ ఫంక్షన్‌హాల్లో గురువారం బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించనున్నట్లు పార్టీ మండలాధ్యక్షుడు తోటకూరి శంకర్‌యాదవ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి హాజరు కానున్నట్లు పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని కోరారు.

విద్యార్థులకు టై, బెల్టులు పంపిణీ

పెద్దవూర, ఏప్రిల్ 9: మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బుధవారం స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా, అధికారులుగా వ్యవహరించి అలరించారు. ఈ సందర్భంగా దాత మర్రి చెన్నయ్య బహూకరించిన టై, బెల్టులను ఎంఈఓ తరి రాము విద్యార్థులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు లావూరి శంకర్, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

నల్లగొండ సిటీ, ఏప్రిల్ 9 : పట్టణంలోని హైదరాబాద్ రోడ్డులో ఉన్న 132/33 కేవీ సబ్ స్టేషన్ మెయింటెనెన్స్ పనులు నిర్వహిస్తున్నందున గురువారం నల్లగొండ పట్టణంతో పాటు పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఏడీఈ వేణుగోపాలచార్యులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 9 నుంచి 11 గంటల వరకు రాక్‌హిల్స్‌కాలనీ, ఎస్ఎల్‌బీసీ, గోకుల్‌నగర్, జేఎల్ ఫంక్షన్‌హాల్, కతాల్‌గూడ, గంధంవారిగూడెం, భాగ్యనగర్ కాలనీ, తెలంగాణకాలనీ, సాగర్‌రోడ్డు, మునుగోడ్ ఎక్స్‌రోడ్డు, సూర్యవంశీ కాలనీ, వెంకటరమణ కాలనీ, అసద్‌నగర్, నేషనల్ ఫంక్షన్‌హాల్, దేవరకొండరోడ్డు, చైతన్యపురి కాలనీ, మేళ్ల దుప్పలపల్లి రోడ్డు, లూయిజ్‌నగర్, గణేశ్‌నగర్, అప్పాజీపేట, పీడీపల్లి, రాములబండ, మామిళ్లగూడెం, కొత్తపల్లి, శ్రీరామనంద ఇంజినీరింగ్ కాలేజీ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు.

కాంట్రాక్టు అధ్యాపకుల ముందస్తు అరెస్ట్

రామగిరి, ఏప్రిల్ 9: యూనివర్సిటీల్లో ఖాళీ పోస్టుల భర్తీకి రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీఓ 21ని నిరసిస్తూ కాంట్రాక్టు అధ్యాపకులు బుధవారం ఉన్నత విద్యామండలి ముట్టడికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి కాంట్రాక్టు అధ్యాపకులు వెళ్లకుండా నిరోధించేందుకు పోలీసులు బుధవారం తెల్లవారుజామున నల్లగొండ జిల్లా కేంద్రంలో నివాసం ఉంటున్న ఎంజీయూలో కాంట్రాక్ట్ అధ్యాపకులు డాక్టర్ చింత శ్యాంసుదర్, డాక్టర్ ఎల్. మధును ముందస్తుగా అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. మరి కొందరి ఇండ్లకు వెళ్లి చలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళ్లవద్దని, వెళ్తే అరెస్ట్ చేస్తామని హెచ్చరించారు. తమ న్యాయమైన సమస్యల పరిష్కారాని హైదరాబాద్ వెళ్తుంటే పోలీసులు అరెస్ట్ చేయడం సరికాదని కాంట్రాక్ట్ అధ్యాపకులు పేర్కొన్నారు.

నర్రా రాఘవరెడ్డికి నివాళి

నార్కట్‌పల్లి : మాజీ ఎమ్మెల్యే రాఘవరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

కట్టంగూర్, ఏప్రిల్ 9 : మాజీ ఎమ్మెల్యే నర్రా రాఘవరెడ్డి 9వ వర్ధంతిని బుధవారం కట్టంగూర్‌లో సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రాఘవరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి పెంజర్ల సైదులు, నాయకులు జాల రమేశ్, సైదులు, కట్ట బక్కయ్య, ఆదిమల్ల సుధీర్, యాదయ్య, శ్రీను, నాగయ్య పాల్గొన్నారు.

మునుగోడు : మండల కేంద్రంలో నర్రా రాఘవరెడ్డి చిత్ర పటానికి సీపీఎం మండల కార్యదర్శి సాగర్ల మల్లేశ్ పూలమాల వేసి నివాళులర్పించారు. నాయకులు మిర్యాల భరత్, వరికుప్పల ముత్యాలు, శ్రీను, వేముల లింగస్వామి, యాదయ్య, నరేశ్ పాల్గొన్నారు.

వేములపల్లి : మండల కేంద్రంలో నర్రా రాఘవరెడ్డి చిత్రపటానికి మాజీ వైస్ ఎంపీపీ పాదూరి గోవర్ధని పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు వడ్డెగాని సైదులు, ఎలగబోయిన నాగయ్య, పరుశురాములు, మట్టయ్య, భూలక్ష్మమ్మ, జానమ్మ, లక్ష్మమ్మ పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : స్థానిక బస్టాండ్ ఆవరణలో సీపీఎం నాయకులు రాఘవరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి చింతపల్లి బయ్యన్న, నాయకులు చెరుకు పెద్దులు, కొప్పు శ్రవణ్, ఐలయ్య, మహమూద్‌అలీ, రవి, శ్రీను, సుగ్రీవులు, నన్నేసాహెబ్ పాల్గొన్నారు.

రామగిరి : నల్లగొండలోని సీపీఎం జిల్లా కార్యాలయంలో నర్రా రాఘవరెడ్డి చిత్రపటానికి సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నారి ఐలయ్య, పాలడుగు నాగార్జున పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు పుచ్చకాల నర్సిరెడ్డి, బండా శ్రీశైలం, గంజి మురళీధర్, ఉట్కూరి నారాయణరెడ్డి, తుమ్మల పద్మ పాల్గొన్నారు.

అక్రమ కేసులు బనాయిస్తున్న ఎస్ఐపై చర్యలు తీసుకోవాలి

- ఎస్పీకి రైతు వినతి

వేములపల్లి, ఏప్రిల్ 9: భీమనపల్లి గ్రామంలో ఉన్న తన 4 గుంటల భూమిని కబ్జా చేస్తున్న వారిని ప్రోత్సహిస్తూ.. ఫిర్యాదు చేసిన తనపైనే అక్రమ కేసులు బనాయిస్తున్న వేములపల్లి ఎస్ఐపై చర్యలు తీసుకోవాలని కోరుతూ భీమనపల్లి గ్రామానికి చెందిన నామిరెడ్డి శ్రీధర్‌రెడ్డి బుధవారం ఎస్పీకి ఫిర్యాదు చేశారు. ఈ విషయమై ఎస్ఐ వెంకటేశ్వర్లును వివరణ కోరగా భూమి వివాదం విషయంలో తనకు ఫిర్యాదు రావడంతో గ్రామంలో విచారణ నిర్వహించామన్నారు. తనకు వ్యక్తిగతంగా సపోర్ట్ చేయడం లేదని నామిరెడ్డి శ్రీధర్‌రెడ్డి తనపై అసత్య ఆరోపణలు చేస్తున్నాడని పేర్కొన్నారు.

ఉపాధి పనులు పారదర్శకంగా నిర్వహించాలి

- ఎంపీడీఓ శ్రీనివాసమూర్తి

నర్సాపురంలో ఉపాధిహామీ పనులను పరిశీలిస్తున్న ఎంపీడీఓ శ్రీనివాసమూర్తి

దామరచర్ల, ఏప్రిల్ 9: ఉపాధిహామీ పనులు పారదర్శకంగా నిర్వహించాలని ఎంపీడీఓ శ్రీనివాసమూర్తి ఆదేశించారు. మండలంలోని నర్సాపురంలో చేపడుతున్న ఉపాధిహామీ పనులను బుధవారం ఆయన పరిశీలించారు. హాజరుపట్టికను తనికీ చేశారు. గ్రామాల్లో ప్రణాళికాబద్ధంగా ఎంపిక చేసిన పనులను చేపట్టాలన్నారు. జాబ్‌కార్డు ఉన్న కూలీలందరికీ పనులు కల్పించాలన్నారు. ఆయన వెంట ఏపీఓ నాగేశ్వర్‌రావు, ఉపాధిహామీ సిబ్బంది పాల్గొన్నారు.

ఎంజీయూలో విద్యార్థులకు శిక్షణ

రామగిరి, ఏప్రిల్ 9: ఎంజీయూలో బయోకెమిస్ట్రీ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు బుధవారం ప్రోటీన్ల అధ్యయనంపై, వెస్టన్ బ్లాటింగ్ విధానంపై అవగామన కల్పించారు. కార్యక్రమంలో ఆమ్‌ఖీఖాన్ సంస్థ డైరెక్టర్ కుషాల్ వాంగుడేల్, సంస్థ ప్రతినిధులు సత్యం, యూనివర్సిటీ అధ్యాపకులు పాల్గొన్నారు.

ఊట్లపల్లి గ్రామ కార్యదర్శి సస్పెన్షన్

మిర్యాలగూడ రూరల్, ఏప్రిల్ 9 : మండలంలోని ఊట్లపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి పెసర యాదగిరిని అధికారులు సస్పెండ్ చేశారు. విధి నిర్వహణలో అలసత్వం వహిస్తున్నట్లు అధికారులకు అందిన ఫిర్యాదుపై విచారణ చేసిన పంచాయతీ అధికారులు కలెక్టర్‌కు నివేదిక అందించారు. దాంతో ఆయనను సస్పెండ్ చేస్తూ కలెక్టర్ ఇలా త్రిపాఠి ఉత్తర్వులు జారీ చేశారు.

చెరువుశిఖం ఆక్రమణపై జడ్పీ సీఈఓ విచారణ

నార్కట్‌పల్లి, ఏప్రిల్ 9 : మండలంలోని చెర్వుగట్టు శివారులో సుమారు 50 ఎకరాల్లో 15 సంవత్సరాల క్రితం యశోధర టౌన్‌షిప్ వెంచర్ ఏర్పాటు చేశారు. సదరు వెంచర్ వారు 5 ఎకరాల చెరువు శిఖం భూమిని ఆక్రమించుకున్నారని జిల్లా కలెక్టర్‌కు గ్రాస్తులు ఫిర్యాదు చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం జడ్పీ సీఈఓ ప్రేమకరణ్‌రెడ్డి విచారణ చేపట్టారు. ఆయన వెంట డీఎల్పీఓ లక్ష్మీనారాయణ, చందంపేట ఎంపీడీఓ లక్ష్మి, ఎంపీఓలు ఉన్నారు.

పెంచిన వంట గ్యాస్ ధరను ఉపసంహరించుకోవాలి

- సీపీఎం,సీపీఐ ఆధ్వర్యంలో నిరసన
- కేంద్రప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

నకిరేకల్‌లో నిరసన తెలుపుతున్న నాయకులు

నకిరేకల్, ఏప్రిల్ 9 : కేంద్ర ప్రభుత్వం గ్యాస్ బండపై రూ.50ను పెంచడాన్ని నిరసిస్తూ సీపీఎం ఆధ్వర్యంలో నకిరేకల్ సెంటర్‌లో బుధవారం రాస్తారోకో నిర్వహించారు. పెంచిన ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి రాచకొండ వెంకట్‌గౌడ్, టౌన్ కార్యదర్శి వంటిపాక వెంకటేశ్వర్లు, నాయకులు చెన్నబోయిన నాగమణి, బహురోజు ఇందిర, వంటిపాక కృష్ణ, సాకుంట్ల నరసింహ, యర్కలి అంజయ్య, పాలడుగు పరమేశ్, బండమీది ఎల్లయ్య పాల్గొన్నారు.

మునుగోడు : కేంద్ర ప్రభుత్వం గ్యాస్ బండ ధరను రూ.50, డీజిల్, పెట్రోల్‌పై రూ.2 సెస్ పెంచడాన్ని నిరసిస్తూ బుధవారం మండల కేంద్రంలో సీపీఐ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. అనంతరం కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కౌన్సిల్ సభ్యుడు సురిగి చలపతి, మండల కార్యదర్శి చాపల శ్రీను, నాయకులు ఎం. పాండు, దుబ్బ వెంకన్న, కురుమర్తి ముత్తయ్య, బండారు శంకర్, బెల్లం శివయ్య, బీసీ సంఘం మండల అధ్యక్షుడు ఈదులకంటి కైలాస్, వెంకన్న పాల్గొన్నారు.

రామగిరి : పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ బుధవారం వ్యవసాయ కార్మిక సంఘం మహిళా కూలీల జిల్లా కన్వీనర్ దండెంపల్లి సరోజ ఆధ్వర్యంలో నల్లగొండలోని 11వ వార్డులో నిరసన వ్యక్తం చేశారు.

మిర్యాలగూడ : ఎంసీపీఐయూ ఆధ్వర్యంలో మండలంలోని యాద్గార్‌పల్లి గ్రామంలో వంట గ్యాస్‌బండను తలపై పెట్టుకొని నిరసన తెలిపారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు వస్కుల మట్టయ్య, నాయకులు సైదమ్మ, కాశీ, జ్యోతి, కిరణ్, వీరన్న, ఇమ్మానియేల్, మానిక, ఆశీర్వాదం పాల్గొన్నారు.

కేంద్రప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

మునుగోడులో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న సీపీఐ నాయకులు, స్థానికులు

మిర్యాలగూడ : యాద్గార్‌పల్లిలో నిరసన తెలుపుతున్న ఎంసీపీఐయూ నాయకులు

రోగులకు అన్ని రకాల వైద్యసేవలు అందించాలి

- కలెక్టర్ ఇలా త్రిపాఠి

నిడమనూరు తాసీల్దార్ కార్యాలయాన్ని తనికీ చేస్తున్న కలెక్టర్

నిడమనూరు, ఏప్రిల్ 9 : రోగులకు అన్ని రకాల వైద్యసేవలు అందించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి పీహెచ్‌సీ వైద్యులను ఆదేశించారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం ఆమె తనిఖీ చేశారు. సిబ్బంది హాజరు శాతం, ఓపీ, ఇన్‌పేషెంట్ల రికార్డులు పరిశీలించారు. పీహెచ్‌సీ భవనం శిథిలమైందని, కొత్త భవనం పనులను సత్వరం పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని అధికారులు, కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. అనంతరం తాసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. ఆమె వెంట తాసీల్దార్ జంగాల కృష్ణయ్య, డాక్టర్ రఫీ, ఫార్మసిస్ట్ జలీల్, గిర్దావర్లు రాజిరెడ్డి, సందీప్ పాల్గొన్నారు.

పోషణ పక్షంపై కలెక్టర్ సమీక్ష

రామగిరి : పోషణ పక్షం– 2025 అమలులో భాగం ఈ నెల 11న దేవరకొండలో నిర్వహించే కార్యక్రమానికి ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో మహిళా శిశు సంక్షేమశాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులు, తల్లులు, వారి భర్తలు హాజరయ్యేలా చూడాలన్నారు. సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి, ఆర్డీఓలు అశోక్‌రెడ్డి, రమణారెడ్డి, శ్రీదేవి, పరిశ్రమల శాఖ మేనేజర్ కోటేశ్వర్ రావు, డీఆర్‌డీఓ శేఖర్‌రెడ్డి, ఏపీడీ శారద, ఉప వైద్యాధికారి వేణుగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

కార్యకర్తకు మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు పరామర్శ

మిర్యాలగూడ రూరల్ : మైసయ్య కుటుంబాన్ని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు

మిర్యాలగూడ రూరల్, ఏప్రిల్ 9 : మండలంలోని రాయినిపాలెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త మందనరేశ్ తండ్రి మైసయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు బుధవారం గ్రామానికి వెళ్లి మైసయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు తిం